## చుక్కల టీకా..ఓకే



ఢిల్లీ, తొలివెలుగు:కరోనా టీకాల విషయంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ మరో కీలక అడుగు ముందుకు వేసింది.ఇప్పటికే మొదటి రెండు డోసులు అందించిన ఈ సంస్థ బూస్టర్ డోసులు కూడా ఉత్పత్తి చేస్తోంది. ఇప్పుడు తాజాగా బూస్టర్ డోసుగా చుక్కల మందును వినియోగంలోకి తీసుకురానుంది. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మరో డెడ్లీ వైరస్!



బీజింగ్, తొలివెలుగు: చైనాలోని వూహాన్ నుంచి మరో షాకింగ్ న్యూస్ బయటకి వచ్చింది.మరో కొత్త వైరస్ ప్రపంచంలోకి ప్రవేశించిందనివుహాన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.దీనికి 'నియోకొవ్' అని నామకరణం చేశారు.ఈ వైరస్ నుంచి పెను ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు.దీని వ్యాప్తి అత్యంత వేగంగాఉంటూ..

పూర్తి కథనం.. https://tolivelugu.com/


# తొలి వెలుగు

శనివారం,
29 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్

డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)




# మెగా కృష్ణారెడ్డికి.. కేటీఆర్ ఎర్త్







హైదరాబాద్, తొలివెలుగు:

తాజ్‌కృష్ణ, తాజ్‌ఫలక్ నుమ ప్యాలెస్ రెండూ ప్రతిష్టాత్మక స్టార్ హెూటల్స్.ఈహెూటల్స్‌నుంచి బిల్స్ సంపాదించటం.. ఎవరు సంప్రదింపులు జరిపారన్న సమాచారం సేకరించటం దాదాపు అసాధ్యం. రజత్ కుమార్ కుమార్తె పెళ్లిలో ఎంత ఖర్చు పెట్టారు, ఏయే ఆహార పదార్థాలు ఆర్డర్ చేశారు, ఎవరుఆర్డర్‌చేశారన్నసమాచారంఎలా బయటకు వచ్చింది..? రజత్ కుమార్‌తో పాటు మెగా ఇంజినీరింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(ఎంఈఐఎల్)వ్యవహారాన్ని,అవినీతి లావాదేవీల గుట్టుమట్లను బయటపెట్టిందెవరు? ఈ ప్రశ్నకు జవాబు చాలా తేలికంటున్నారు సీనియర్ ఐఏఎస్ అధికారులు. టూరిజం శాఖతో సంబంధం ఉన్నవారికి ఈ సమాచారం తేలిగ్గానే దొరుకుతుందని, రజత్‌కుమార్‌తో పాటు మెగా సంస్థపై ఆగ్రహంతో ఉన్నకేటీఆర్ సన్నిహిత ఐఏఎస్ పనే ఇదని.. దక్షిణ భారత ఐఏఎస్ అధికారుల లాబీ భావిస్తోంది. ఈ ప్రభుత్వంలో అన్నికాంట్రాక్టులు ఆక్రమించిన మెగా సంస్థకు చెక్ పెట్టడంతో పాటు, చీఫ్ సెక్రెటరీ ఎవరన్న విషయం తేల్చటానికి కూడా ఈ మ్యారేజ్ గేట్ కథనం పనికొస్తుందని వారంటున్నారు.యువరాజు కేటీఆర్ క్రమక్రమంగా రాష్ట్ర వ్యవస్థలపై పట్టు పెంచుకునే యత్నం లో ఉన్నాడు. గత ఫిబ్రవరిలోనే పట్టాభిషేకం జరుగుతుం దన్న అంచనాలతో.. ఏయే అధికారిని ఏయే స్థాయిల్లో నియమించాలో నిర్ణయించు కున్నారు.

**– చలో ఢిల్లీ..కేసీఆర్!**

అయితే.. కేసీఆర్‌మాటతప్పడంతో యువరాజు పట్టాభిషేకం వాయిదా పడింది.ఐతే ఇప్పుడు సీన్ మారింది.యూపీలో బీజేపీ ఓడిపోతుందన్న అంచనాలతో కేసీఆర్ ప్రధాని పదవి పై కన్నేశారు.మిషన్ భగీరథ,కాళేశ్వరం నిధులతో కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల మనసు కొల్లగొట్టి కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానిగాచలాయించాలన్నది కేసీఆర్ వ్యూహం గా మారింది. ప్రశాంత్ కిషోర్ అడిగినంత ధనాన్ని ఖర్చు పెట్టి, ప్రధాని లేదా ఉప ప్రధాని పదవిని కైవసం చేసుకోవా

### మ్యారేజ్ గేట్ బట్టబయలు వెనుక..మాస్టర్ స్ట్రోక్
### కృష్ణారెడ్డిని ఆడుకున్నకేటీఆర్ సన్నిహిత అధికారి
### టూరిజంపై పట్టుతో హెూటల్ బిల్స్ బట్టబయలు
### అంతఃపుర రాజకీయానికి ఆంధ్రా కాంట్రాక్టర్ బలి
### రజత్ కుమార్‌పై.. ప్రత్యర్థి ఐఏఎస్ లాబీ జయం

లని కేసీఆర్ ఎత్తులు వేస్తున్నారు. కేసీఆర్ దృష్టి ఢిల్లీపైకి మళ్లటం తో యువరాజు టీం మళ్లీ యాక్టివేట్ అయింది.యువరాజు ముఖ్య మంత్రి అయితే రాష్ట్రంలో ప్రధానమైన మంత్రి పదవుల్లో తాము అధికారం చలాయించవచ్చని జీవన్ రెడ్డి లాంటి సన్నిహితులు అంచనా వేసుకుంటున్నారు. ఇక అధికార గణం నిరంతర సమా లోచనల్లో, ఎవరెవరిని అందలం ఎక్కించాలి..ఎవరిని అధః పాతా ళానికి తొక్కాలి అనే వ్యూహ రచన చేసుకుంటున్నారు.

**– ఒక దెబ్బకు..రెండు పిట్టలు!**

ఆపరేషన్ మ్యారేజ్ గేట్ రెండు లక్ష్యాలతో జరిగిందని సీనియర్ ఐఏఎస్‌లు చెప్తున్నారు. రజత్‌కుమార్‌ను చీఫ్‌సెక్రెటరీ రేసు నుంచి తప్పించటం ఒకలక్ష్యం కాగా, తెలంగాణలో 90శాతం కాంట్రాక్టుల ను చేజిక్కించు కుని సమాంతర ప్రభుత్వం నడుపుతున్నమెగా కృష్ణా రెడ్డిని బలహీన పర్చటం రెండోది. ప్రాజెక్టుల నుంచి వేల కోట్ల నల్లధనం ఎత్తిపోతల్లో మెగా కంపెనీకి సహకరిస్తున్నరజత్ కుమార్ అవినీతిని..ఆయన కూతురు పెళ్లి సందర్భంలో బయటపెట్టడం



చాలా తేలికైన టాస్క్‌గా యువరాజులాబీ భావించింది. ఇక తెలంగాణ లో రిమోట్ కంట్రోల్ సీఎంగా మారిన ఆంధ్రా కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డిని ఇదే వ్యవహారంలో దెబ్బకొట్టడం రెండో లక్ష్యం. ఈ రెండు లక్ష్యాలను ఛేదించటం ద్వారా కేటీఆర్‌ను ఆర్థికంగా, అధికారపరంగా బలమైన సీఎంగా నిలబెట్టాలనేది యువరాజు కోటరీ ప్లాన్ అని

## కష్టాల్లో కృష్ణారెడ్డి

**కేంద్ర వస్తు ఆధారిత పన్ను(జీఎస్టీ) విభాగం మెగా ఇంజినీరింగ్ సంస్థ 12 వేల కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. అసలే ఈ పన్నుదెబ్బకు విలవిలలాడి పోతున్నమెగా సంస్థను మిషన్ భగీ రథ, కాళేశ్వరం అవినీతి ఆరోపణలు ఆందోళనకు గురిచేస్తు న్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపరుల ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారు. తెలం గాణ ప్రాజెక్టుల నుంచి 80 వేల కోట్ల నల్లధనాన్ని దారి మళ్లిం చారని బీజేపీ అగ్రనేతలు భావిస్తున్నారు.ఈ సొమ్ములో కొంత మొత్తం హాంకాంగ్ ఫండ్స్‌లోకి హవాలా రూపంలో మళ్లిందని, మరికొంత రియల్ ఎస్టేట్ లోకి మరలించారని కేంద్రం అను మానిస్తోంది. వీటితో ఉక్కిరిబిక్కిరవుతున్న మెగా సంస్థను కేటీఆర్ లాబీ సంధించిన బాణం మరిన్నికష్టాల్లోకి నెట్టింది.**

వారంటున్నారు.

**– కన్ఫ్యూజన్‌లో.. కంట్రోల్ కోసం!**

కేసీఆర్ బీజేపీతో తేల్చుకుని ఢిల్లీపీఠం ఎక్కాలనుకోవటం, కాంట్రాక్టర్లు, అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. కేసీఆర్‌తో కాపురం చేస్తున్న మెగా కృష్ణారెడ్డి వంటి కాంట్రా క్టర్లకు, ఢిల్లీతో విరోధం వద్దను కుంటున్న సీనియర్ ఐఏఎస్ లకు సీఎం వైఖరితో పచ్చి వెలక్కాయ పడ్డట్టైంది. టీఆర్ఎస్ తో, బీజేపీతో రెండు పడవల ప్రయాణం కాస్త కష్టమైనా వీళ్లు కొనసాగిస్తున్నారు. కానీ బీజేపీతో కేసీఆర్ గొడవ తారస్థాయికి చేరితేఏంచేయాలోతెలీకతలలు బద్దలుకొట్టుకుంటు న్నారు. ఈ గందర గోళంలోనే కేటీఆర్ స్పష్టంగా నాకు అనుకూలం ఎవరు అని తన లాబీని బలోపేతం చేసే యత్నం చేయటం, తన లాబీలో ఇమడని అధికారులని,కాంట్రాక్టర్లని ఓ ఆట ఆడుకోవటం గందరగోళాన్ని మరింత పెంచుతోంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## "మెగా" అవినీతి కథేంది?

### రజత్.. బ్యాండ్ బాజా బారాత్ లెక్కేంది?
### సీఎంకు రేవంత్ బహిరంగ లేఖ




హైదరాబాద్, తొలివెలుగు:

నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ కుమార్తె వివాహం బిల్లుల పంచాయితీ చుట్టూ తెలంగాణ రాజకీయం నడుస్తోంది.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దీనిపై విచారణకు డిమాండ్ చేస్తున్నారు.సీఎం కేసీఆర్ ఆయన బహిరంగ లేఖ రాశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్, షెల్ కంపెనీల మధ్య ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం ఉన్నఇతర అధికారులతో పాటు, ప్రభుత్వంలోని పెద్దలపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడా విచారణ జరగాలన్నారు రేవంత్. అలాగే ఆరోపణలుఎదుర్కొంటున్న కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని లేఖలో పేర్కొన్నారు.తాను చేస్తున్న డిమాండ్లపై ముఖ్యమంత్రిగా కేసీఆర్ స్పందించకుంటే ఆయన వ్యవహార శైలిని ప్రజలు అనుమానించే

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# పీకే గ్యారేజ్..!

## ఇచ్చట డొక్కు కార్లు రిపేర్ చేయబడును



**కారు బోరుకొచ్చిందా..!**
**గులాబీ కారుకు విడిభాగాలు అవసరమా!**
**సారు.. కారు.. పీకే గ్యారేజ్ ఖరారు!**
**మరి పాతభాగాల పరిస్థితి ఏంటి?**
**పాతభాగాల రీయూజ్..జిల్లా అధ్యక్షుల రూపంలోనా?**



హైదరాబాద్, తొలివెలుగు:

కారును పికె గ్యారేజ్‌లో సర్వీస్‌కి ఇచ్చిన కెసిఆర్.. కార్‌లో లోడ్ఎక్కువై టైర్లు ఆరిగాయి, బ్యాటరీ డౌన్ అయ్యింది.ఇంజన్ కూడా సర్వీస్‌కి వచ్చింది అని ఓనర్‌కు చెప్పిన మెకానిక్ పీకే. టైర్లు..బ్యాటరీలతో పాటు కొన్నివిడిభాగాలు మార్చుకోవాలి. అప్పుడే కారు నడుస్తుంది అని తేల్చి చెప్పడంతో పూర్తి స్థాయి రిపేర్ కు సిద్దం ఆయిన కెసిఆర్. అందు లో భాగంగానే జిల్లా అధ్యక్షులుగా ఎంఎల్ఏ, ఎంపి,ఎంఎల్‌సిల నియామకం అని రాజకీయ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై?

### సుప్రీం కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ, తొలివెలుగు:

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల పదోన్నతుల్లో ఎస్సీ,ఎస్టీలకురిజర్వేషన్లుకల్పించే విషయంలో తాము జోక్యం చేసు కోలేమని తేల్చి చెప్పింది.ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే ఈ విషయం లో సరైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యో గాల్లో ఎస్సీ,ఎస్టీలకు పదోన్నతు ల్లో రిజర్వేషన్లు కల్పించే అంశం పై జోక్యం చేసుకోవాలని సుప్రీం కోర్టును కేంద్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో కేంద్రం ఈ వ్యాఖ్య లు చేసింది.రిజర్వేషన్ల కల్పనకు నిర్దిష్టమైన,కచ్చితమైన ప్రమాణా లునిర్ధారించడంలోతాముజోక్యం చేసుకోలేమని జస్టిస్ నాగేశ్వర రావు నేతృత్వంలోనిత్రిసభ్య ధర్మా సనం తేల్చిచెప్పింది.ఎస్టీలకు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ● అదే గురి.. కానీ వేరేబరి!



హైదరాబాద్, తొలివెలుగు:
తెలంగాణలో ఎన్నికలకు ఇంకాచాలా సమయం ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నాయి.ఈసారి కేసీఆర్‌ని ఎలా అయినా..గద్దె దించి తెలంగాణలో కమలంజెండాని పాతాలని బీజేపీ వ్యూహం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఉన్న తెలంగాణ బీజేపీ ఎంపీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి రెడీ అవుతున్నారు.2018 ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి, టీఆర్ఎస్ కి మధ్య ఓటర్లు పోలరైజ్ అవ్వడంతో బీజేపీ పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది.కానీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇల్లిల్లూ.. మందులతో ఫుల్లు!






హైదరాబాద్, తొలివెలుగు:

ఒమిక్రాన్ దెబ్బకు ఔషధ విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్‌కు ముందు రూ.70కోట్ల మేరకు కొవిడ్ మందుల అమ్మకాలు ఉన్నాయి.కానీ..ఈ మూడువారా ల్లో ఏకంగా 8–15 రెట్లు పెరిగాయి. సుమారు రూ.600 కోట్ల విలువ కలిగిన కొవిడ్ మందులను ప్రజలు వినియోగించారు.కరోనా బాధితుల్లో అత్యధికులు ఇంటి వద్దనే చికిత్స పొందుతుండటంతో.. బహిరంగ మార్కెట్‌లో ఔషధ విక్రయాలు బాగా పెరిగినట్లుగా వైద్యవర్గాలు విశ్లేషించాయి. మందులు లభ్యం కావనే భావనతో ఎక్కువగా కొనుగోలు చేసి భద్రపర్చుకుంటున్నారని వ్యాపారులు చెప్తున్నారు. వైద్యారోగ్యశాఖ సమాచారం ప్రకారం..ఈ నెల 25 నాటికి రాష్ట్రంలో 34 వేల మంది కరోనాతో చికిత్స పొందారు.వారిలో 95 శాతం మంది ఒమిక్రాన్ బాధితులే కావడం గమనార్హం. వారిలో దాదాపు 95శాతం మందిఇంటివద్దేచికిత్సతీసుకుంటున్నారు. కుటుంబంలో ఒకరిలో లక్షణాలు కనిపించగానే..ఒకట్రెండు రోజుల్లోనే మిగిలిన సభ్యుల్లోనూ లక్షణాలు కనిపిస్తున్నాయి.దీంతో అందరూ కొవిడ్ ఔషధాలను వాడుతున్నారు.దీంతో ఔషధ విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. చాలాచోట్ల పేరున్న ఔషధ ఉత్పత్తి సంస్థల్లో కూడా దగ్గు మందు అందుబాటులో ఉండడం లేదు. ఒమిక్రాన్ వేరియంట్ ప్రభావ తీవ్రతఅధికసందర్భాల్లో గొంతు వరకే పరిమితమవుతుండటం.. ఆసుపత్రుల్లో చేరికలు తక్కువగా ఉండటం..తదితర కారణాలతో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**3వారాల్లోనే రూ.600 కోట్ల ఔషధాల విక్రయం**
**అంతకుముందు రూ.70 కోట్ల అమ్మకాలే**
**8-15 రెట్లు పెరిగిన వినియోగం**
**95 శాతం మంది వరకు ఇంటి వద్దనే వైద్యం**

## బొత్స హెచ్చరికలు..!

అమరావతి, తొలివెలుగు: ఏపీలో పీఆర్సీ వివాదం రోజురోజుకి మరింత ముదురుతోంది. ఉద్యోగులు, ప్రభుత్వం చెరోదారిన నడుస్తున్నాయి. ప్రభుత్వం చర్చకు రావాలని మంత్రులతో కూడిన కమిటి వేస్తే.. తమ డిమాండ్లను పరిష్కరిస్తేనే చర్చలకు వస్తామని ఉద్యోగులు తెగేసి చెబుతున్నారు. దీంతో ఈ అంశంపై ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం పాజిటివ్ మైండ్‌తో ఉన్నపుడు ఉద్యోగ సంఘాలు చర్చలకు వస్తే మంచిదని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబసభ్యులు ఈ విషయంలో కాస్త ఆలోచించాలని సూచించారు.ఉద్యోగ సంఘాలతో మాట్లాడేందుకు ప్రతీరోజు ప్రయత్నిస్తున్నా..వారు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దళిత సాహితీ రథసారథి ఇక లేరు

హైదరాబాద్, తొలివెలుగు: ఓ కవి తన తుది శ్వాస వరకు కలానికి, గళానికి బానిసగానే బతుకుతాడు.ఆకలి చావులను, కన్నీటి గాథలను తన అక్షరాలతో ప్రపంచానికి పరిచయం చేస్తాడు. కష్టం వచ్చినా, సుఖం వచ్చినా బాధనంతా కవిత్వం రూపంలో రాసుకొని కన్నీటిని కనిపించకుండా దాచుకుంటాడు. అలాంటి ఓ గొప్ప కవిని తెలుగు ప్రజలు కోల్పోయారు.ప్రముఖ కవి, దళిత సాహితీ రథసారథి, ఆచార్య ఎండ్లూరి సుధాకర్ కన్నుమూశారు.కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు.రాజమండ్రి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో తెలుగు ఆచార్యునిగా సేవలందించి ఎందరో విద్యార్థులకు, పరిశోధకులకు మార్గదర్శిగా నిలిచారు. తన హౌజీవిత భాగస్వామి హేమలత 2019లో మరణించిన నాటి నుండి సుధాకర్ తీవ్ర మానసిక వేదనకు లోనయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ!

హైదరాబాద్,తొలివెలుగు: కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో బీసీల అభివృద్ధి, సంక్షేమానికి లక్షకోట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాచిగూడలోని అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బీసీ కుల సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కృష్ణయ్య హాజరై మాట్లాడారు.దేశజనాభాలో 56శాతం ఉన్న బీసీలకు కనీసం 5 శాతం బడ్జెట్ కేటాయించరా..?అని ప్రశ్నించారు. గతేడాది కేంద్రం బీసీలకు రూ.1,050 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు.ఇది దేశంలో 70కోట్ల మందిబీసీలకు పంచడానికి బిస్కెట్లుకూడారావని ఎద్దేవా చేశారు.బడ్జెట్‌లోబీసీలకులక్షకోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.బీసీ సంక్షేమానికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## క్యాప్షన్ చెప్తే లక్ష - వర్మ

హైదరాబాద్, తొలివెలుగు:రామ్‌గోపాల్ వర్మ ట్వీట్ చేసినా మాట్లాడినా సంచలనమే. నిత్యం ఏదో ఒక విషయంపై ట్వీట్‌లు చేస్తూ ఉంటాడు వర్మ. ఇటీవలే సినిమా టికెట్ల వ్యవహారంపై తనదైన శైలిలో విమర్శలు చేశాడు వర్మ.తాజాగా ఓ ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.ఆ వీడియోలో అమ్మాయిలతో సిగరెట్లు కాలుస్తూ మందు తాగుతూ దర్శనమిచ్చాడు వర్మ.అంతే కాదు క్యాప్షన్ చెబితే రూ. లక్ష రూపాయలు ఇస్తానంటూ కూడా మరో ట్వీట్ చేశారు.ఫొటోలో ఒక చేతిలో మందు బాటిల్ పట్టుకున్న వర్మ..మరో చేతితో అమ్మాయిని ముద్దు పెట్టుకుంటున్నాడు. ప్రస్తుతం ఈ పిక్ వైరల్‌గా మారింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అనుమానాస్పద స్థితిలో..!

వరంగల్ జిల్లాలో జాతీయ పక్షి నెమలి పట్ల ఘోరం జరిగింది. అనుమానాస్పదంగా 8 నెమళ్లు మృతి చెంది కనిపించాయి.ఈ ఘటన జిల్లాలోని పర్వతగిరి మండల శివారులో గల దేవిలాల్ తండలో జరిగింది. తండా చుట్టు పక్కల ప్రాంతాల్లో నెమళ్లు తిరుగుతుంటాయని స్థానికులు చెప్తున్నారు.ఎక్కువగా వ్యవసాయ క్షేత్రాల్లో కనబడు తుండేవని తండా వాసులు తెలిపారు. గ్రామ శివారులోని పొలాల్లో పురుగుల నివారణ, వరి ఎదుగుదల కోసం రైతులు గుళికల మందు చల్లిననీటిని తాగడంతోమృతి చెందిఉంటాయనిస్థానికులు అనుమానిస్తున్నారు.

## అక్కడ..మొదటి మరణశిక్ష

వాషింగ్టన్, తొలివెలుగు: అమెరికాలో తొలి మరణ శిక్షను విధించింది కోర్ట్. ఓక్లహోమా రాష్ట్రంలో46ఏళ్ల డొనాల్డ్ ఆంథోనీ గ్రాంట్ కు మరణ శిక్షను అమలు చేశారు. అతి ప్రాణాంతకమైన లెథల్ ఇంజెక్షన్ ద్వారా అతనికి మరణశిక్షనుఅమలుచేయాలని సంచలన తీర్పును ప్రకటించింది కోర్ట్. విషపూరితమైన ఈ ఇంజెక్షన్ ఇచ్చిన కాసేపటికే మనిషి తన ప్రాణాలను కోల్పోతాడు.2001లో జరిగిన జంట హత్యల కేసులో విచారణ చేపట్టిన కోర్ట్.. నిందితునికి మరణ శిక్ష విధించింది.అప్పట్లో జైల్లో ఉన్న తన గర్ల్ ఫ్రెండ్‌కు బెయిల్ ఇప్పించేందుకు అవసరమైన డబ్బు కోసం డొనాల్డ్ గ్రాంట్ ఓ హోటల్లో దోపిడీకి యత్నించాడు.ఈ క్రమంలో ఇద్దరుహోటల్ సిబ్బందిని అతను హత్య చేశాడు.ఈ కేసులో 2005లో అతనికి మరణ శిక్ష పడింది.దీన్ని సవాల్ చేస్తూ గ్రాంట్ ఇప్పటివరకూ అనేకసార్లు కోర్టులో పిటిషన్లు దాఖలుచేశాడు. చిన్నతనంలో తాగుబోతు తండ్రి చేతిలో చిత్రహింసలకు గురవడంతో.. తాను ఫెటల్ ఆల్కాహాల్ సిండ్రోమ్, బ్రెయిన్ ట్రామాతో బాధపడుతున్నట్లు గతంలో దాఖలు చేసిన పిటిషన్లలో గ్రాంట్ పేర్కొన్నాడు. అయితే.. కోర్టు వాటిని కొట్టేసింది. ఇక మరోసారి వేసిన పిటిషన్ లో మరణ శిక్ష విధించే పద్ధతిపై గ్రాంట్ ఆందోళన వ్యక్తం చేశాడు. అయితే.. యూఎస్ సుప్రీంకోర్టు ఆ పిటిషన్ ను కూడా కొట్టేసింది.న్యాయపరమైన చిక్కులన్నీ తొలగిపోవడంతో గ్రాంట్ కు మరణ శిక్ష తప్పలేదు. నిజానికి అమెరికాలో దాదాపు 23 రాష్ట్రాలు మరణ శిక్షలను రద్దు చేశాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రయాణికులకు శుభవార్త

హైదరాబాద్, తొలివెలుగు: ఎప్పటికప్పుడు సంచలన నిర్ణయాలతో ప్రజల మన్ననలను పొందుతున్నారుతెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. తాజాగా ఆర్టీసీ ప్రయాణిలకు మరో శుభవార్తను అందించారు. హైదరాబాద్ నగరంలోని సీబీఎస్ నుంచి మహాత్మాగాంధీ బస్ స్టేషన్ వరకు ప్రయాణించడానికి ఉచితంగా ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రారంభించినట్లు ఆయనతెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ఎలక్ట్రానిక్ వాహనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రయాణికులు ఈ వాహనాలలో ఎలాంటి ఛార్జీ చెల్లించకుండాఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన సూచించారు. సురక్షిత ప్రాయాణాన్ని అందించాలని ఇలాంటి నిర్ణయాన్ని తీసుకున్నమని స్పష్టం చేశారు.సీబీఎస్ నుంచి ఎంజీబీఎస్ లోపలకు వెళ్లేందుకు నిత్యం ప్రయాణికులు నరకయాతన పడుతుంటారన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యడ్యూరప్ప ఇంట విషాదం

**మనువరాలు డాక్టర్ సౌందర్య ఆత్మహత్య**



బెంగళూరు, తొలివెలుగు:
కర్నాటకమాజీ సీఎంయడ్యూరప్ప కుటుంబంలో విషాదం నెలకొంది.ఆయన మనుమరాలు ఆత్మహత్య చేసుకుంది.ఈఘటన తీవ్రకలకలం రేపుతోంది. యడ్యూరప్ప మనమరాలు సౌందర్య వసంత నగరలోని తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. అయితే..ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. యడ్యూరప్ప కుమార్తె పద్మావతి కూతురే సౌందర్య. డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సౌందర్య 2018లో డా. నీరజ్ ను వివాహం చేసుకుంది. వీరికి ఓ పాప ఉంది.కొంత కాలంగాఆమెకుటుంబ కలహాలతో డిప్రెషన్లో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటన బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రజినీకాంత్ రాయబారం



చెన్నై, తొలివెలుగు:
తమిళ హీరో ధనుష్ రజినీకాంత్ కూతురు ఐశ్వర్యతో విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.18 ఏళ్ల వివాహబంధానికి స్వస్తి చెప్తున్నాం అంటూఅందరికీ షాక్ఇచ్చారాజంట.కుటుంబ సభ్యులు కూడాషాక్ అయ్యారు.ధనుష్ తండ్రి కస్తూరి రాజా కూడా దీనినో కుటుంబ తగాదాగా చెప్పుకొచ్చారు. అంతేకాదు ధనుష్, ఐశ్వర్య మళ్లీ కలుస్తారని తెలిపాడు. తాజాగా రజినీకాంత్ సైతం వీరిని కలపడానికి ట్రై చేస్తున్నాడట.ఇప్పటికే ఆయన ఈ విషయమై ధనుష్, ఐశ్వర్యలతో ఫోన్‌లో మాట్లాడట.ఇక 2004లో పెళ్లి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పదేళ్ల వయసులోనే.. యాప్!



బెంగళూరు, తొలివెలుగు: అల్లరి చేసే వయసు,ఆడుతూ పాడుతూ తిరిగే మనస్తత్వం.కానీ..ఆ వయసులోనే ఓ పదేళ్ల బుడ్డోడు ఒక కొత్త యాప్ ని తయారు చేశాడు.బెంగళూరుకు చెందిన కనిష్కర్ అనే పదేళ్ల బాలుడు తన తండ్రి పడుతున్న ఇబ్బందిని చూసి ఓ యాప్ ని సృష్టించాడు.కనిష్కర్ తండ్రి ఓ లాయర్. అతను కేసుకు సంబంధించిన

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇంతకీ స్కూల్స్ తెరుస్తున్నారా..?





**కరోనా పరిస్థితులపై హైకోర్ట్ ఆరా**
**సమ్మక్క-సారక్క జాతరపై ఏమందంటే!**
**మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

హైదరాబాద్, తొలివెలుగు:

రాష్ట్ర వ్యాప్తంగా కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. మహమ్మారినిఅరికట్టేందుకుప్రభుత్వం తగుచర్యలను చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో 60 సంవత్సరాలు పైబడిన వారికి బూస్టర్ డోసును కూడాఅందిస్తున్నారు అధికారులు. అయితే..రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా,మారుతున్న పరిస్థితులపై హైకోర్టు విచారణ చేపట్టింది.సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లపైనివేదిక సమర్పించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అదేవిధంగా వారాంతపు సంతల్లో కరోనా జాగ్రత్తలపై నివేదిక సమర్పించాలని సూచించింది. అయితే.. సంక్రాతి ముందు పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. పెరుగుతున్న పాజిటివ్ కేసుల నేపథ్యంలో ఈ నెల 30వరకు సెలవులను పొడిగించింది ప్రభుత్వం.31 నుంచి పాఠశాలలు తెరుస్తారా..లేదా అనే దానిపై హైకోర్టు ఆరా తీసింది. అందుకు పాఠశాలల ప్రారంభంపై ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని ప్రభుత్వం తరుపు న్యాయవాది తెలిపారు. వెంటనే పాఠశాలల ప్రారంభంపై వివరాలు తెలపాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హెల్త్ డైరెక్టర్ డీహెచ్ శ్రీనివాస్ రావు ఆన్‌లైన్‌విచారణకుహాజరయ్యారు. రాష్ట్రంలో పాజిటివిటీ రేటు 3.16 శాతంగా ఉందని పేర్కొన్నారు.77 లక్షల ఇళ్లల్లో జ్వరం సర్వే చేసి..